# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

**An Autonomous Institution**

Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Anantapuram
**Accredited by NBA, Recognized under section 2(f) & 12(B) of the UGC act 1956**
World Bank funded Institute, An ISO 9001-2008 Certified Institution
First Recognized Research Centre under JNTUA, Recognized as SIRO by DSIR

## Report on "SWACHH BHARAT" conducted by MITS-NSS Team on 2 October 2014
















**Report by Dr. K. SRINIVASULU – NSS Program Officer**

MITS-NSS unit is glad to submit a report on **Swachh Bharat** launched on 2nd October, 2014, in connection with the birth anniversary celebrations of the Father of our Nation, Mahathma Gandhi. This programme was launched by the Chief Guest Sri Chalapathi garu, MPDO, Kurabalakota. He garlanded the portrait of Mahathma Gandhi and delivered his address highlighting significance of Swachh Bharat to develop, promote and sustain Clean and Healthy India. No doubt, India is one of the safest zones for foreign investment and the attraction of the investment for the growth and development of our country depends on clean and green environment. The Chief Guest also administered the pledge for Swachh Bharat.

Dr. C. Yuvaraj, Principal – MITS, emphasised that Swachh Bharat is not a normal Government programme, but it is like peoples' movement – a movement of the people, by the people, and for the people. He appealed everyone to feel it as a duty bound responsibility and to play a crucial role in taking the movement forward. Dr. K. Srinivasulu, the NSS Program Officer stated that our country stands at 120th position among 122 countries, in terms of providing pure and safe drinking water. Though our Union Govt. has already spent Rs.1,50,000

crore towards the provision of safe and pure drinking water, it is most unfortunate that 1,25,000 habitats are yet to get this facility. This indicates the policy paralysis and laxity of the then rulers. In order to progress socially, systematically and individually, cleanliness is essential, even to lead a dignified civilian life. It is proved by WHO analysis that lack of hygiene has poisoned the environment and has deteriorated the human resources. They also stand as obstacles in the economic development of our country.

After launching Swachh Barat Programme, the Principal, Deans, HoDs, Staff Members and NSS Volunteers planted saplings in the college premises. All the participants of MITS along with the Chief Guest and the Staff of Revenue Dept. from Kurabalakota went in a procession through the streets of Angallu village, to aware the people about the Clean and Healthy India.

**Press Release**

VISHALANDRA - 3 Oct 2014

## పరిశుభ్రతతోనే ప్రగతి



మదనపల్లె (వి.వి) : పరిశుభ్రతతోనే ప్రగతి సాధ్యమౌతుందని మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్ పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ మరియు గాంధీజయంతిని పురస్కరించుకొని గురువారం మిట్స్ మరియు జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంపీడీఓ చలపతి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందాలంటే విరివిగా పెట్టుబడులు రావాలన్నారు. ఇందుకోసం పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పచ్చధనాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత సమాజంలోనే ప్రతి పౌరుడిపైన ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ ప్రజల వలన, ప్రజల చేత, ప్రజల కొరకు అనేది సర్కార్ పథకం కాదని విద్యార్థులు, ప్రజలు ఆదిశగా అడుగులు వేయడానికి అవగాహన కల్గిఉండాలని పిలుపునిచ్చారు. 60సంవత్సరాల భారతదేశ చరిత్రలో సాధించలేని పరిశుభ్రతను స్వచ్ఛభారత్ కార్యక్రమంలో సాధించడానికి బాధ్యతగా తమవంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని కోరారు. పిఓ మాట్లాడుతూ వ్యక్తిగా నిలవాలన్నా, వ్యవస్థగా ఎదగాలన్నా ఓ నాగరిక జాతిగా రానించాలన్నా పరిశుభ్రత అనేది అత్యవసరమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి అవగాహన ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీన్స్ రాజారెడ్డి, వెంకట్రామన్, విజయ్‌కుమార్, ఎస్.ఎ.ఓ ప్రతిన, డాక్టర్ డి.టి.నాయుడు, ఎపిఓ శ్రీకాంత్, పీఆర్వో మారుతి, వివిధ విభాగాల అధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాసులు, వాలెంటీరు పాల్గొన్నారు.

SAKSHI - 3 Oct 2014

## పచ్చని చెట్లు ప్రగతికి సోపానాలు



కురబలకోట: పచ్చని చెట్లు ప్రగతికి సోపానాలని కురబలకోట ఎంపీడీవో చలపతి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక మిట్స్ కళాశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన చలపతి మాట్లాడుతూ మన రాష్ట్రం, దేశంలోకి పెట్టుబడులు రావాలంటే పరిసరాలు శుభ్రంగా ఉండాలని, అందుకు మొక్కలు విరివిరిగా పెంచాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీ.యువరాజ్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ అనేది ప్రభుత్వ పథకం కాదని, ప్రజోపయోగ కార్యక్రమమని తెలిపారు. 60 ఏళ్ల స్వతంత్ర భారతంలో పరిశుభ్రతను సాధించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు. వారానికి రెండు గంటలు పరిశుద్ధ ఆంధ్రప్రదేశ్ కోసం పనిచేయాలని సూచించారు. అనంతరం స్వచ్ఛ భారత్‌ను విజయవంతం చేస్తామని కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ చౌదరి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

EENADU - 3 Oct 2014



**కురబలకోట.. ప్రమాణం చేస్తున్న మిట్స్ కళాశాల అధ్యాపక బృందం**

**కురబలకోట :** పచ్చదనం-పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీడీవో చలపతినాయుడు స్పష్టం చేశారు. గురువారం మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో స్వచ్ఛాంధ్ర, నీరు-చెట్టు కార్యక్రమాలు జరిగాయి. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఈ అంశాలపై ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎంపీడీవో చలపతినాయుడు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అధ్యాపక బృందం, విద్యార్థులచే ప్రమాణం చేయించారు. ప్రభుత్వం చేపట్టిన నీరు-చెట్టుకు సైతం ప్రాధాన్యం ఇచ్చారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ దేశాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్, డీన్‌లు డాక్టర్ వెంకటరామన్, డాక్టర్ విజయకుమార్, ప్రతిభ, ఎన్ఎస్ఎస్ పీవో శ్రీనివాసులు, శ్రీకాంత్, పీఆర్వో మారుతీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.